జెన్‌కో ప్రాజెక్టుతో వెలుగులు నింపుతా

ప్లాంటుపై ఎస్‌ఈతో చర్చిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

జ్యోతినగర్(రామగుండం), జనవరి 12: రామగుండంలో జెన్‌కో పవర్ ప్రాజెక్టు ప్రారంభంతో నియోజకవర్గ ప్రజల్లో వెలుగులు నింపుతానని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాగూర్ అన్నారు. శుక్రవారం 62.5మెగావాట్ల రామగుండం బీ థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే ప్లాంటు కాన్ఫెరెన్స్‌హాల్‌లో ఉన్నతాధికారులతో ప్లాంటుపై సమీక్షించారు. పాతకాలం నాటి ప్లాంటుతో ఏర్పడుతున్న ప్రస్తుత పరిస్థితులు, ప్లాంటు పురోగతి, ప్లాంటుకు సంబంధించిన చుట్టు పక్కల భూమి విస్తరణ, ఇతర విషయాలను క్షుణంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజాం కాలంలో రామగుండం జెన్‌కో విద్యుదుత్పత్తి మొదటగా రెండు మెగావాట్లతో ప్రారంభమైందని, అన్ని వనరులు ఉన్న స్థానికంగా కొత్తగా ప్రాజెక్టు ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికి గత ప్రభుత్వం విస్మరించగా, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో జెన్‌కో ప్రాజెక్టు ఆగిపోయిందన్నారు. రానున్న రోజుల్లో జెన్‌కో పవర్ ప్రాజెక్టును ప్రారంభించడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి కృషి చేయ్యనున్నట్లు తెలిపారు. ఇక్కడ విద్యుత్ కేంద్రం ఎస్‌ఈ పీ విజేందర్, డీఈలు శ్రీనివాస్‌రావు, శంకరయ్య, సూర్య నారాయణ రెడ్డి, యూనియన్ నాయకులు ఉన్నారు.

వాడీవేడిగా సర్వసభ్య సమావేశం

ముత్తారం, జనవరి 12: ముత్తారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ జక్కుల ముత్తయ్య అధ్యక్షతన శుక్రవారం వాడీవేడిగా జరిగింది. ఖమ్మంపల్లి సర్పంచ్ సముద్రాల రమేశ్ సమస్యల పరిష్కారంపై అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని నిరసన తెలిపారు. సీతంపేటలో ఎస్సీ కాలనీకి భగీరథ నీరు రావడం సర్పంచ్ పులిపాక నగేశ్ ప్రస్తావించారు. ఉపాధి పనులను కొందరు ఏడాది పాటు చేస్తున్నారని ఓడేడ్ ఎంపీటీసీ పోతుపెద్ది కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారుల గైర్హాజరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎంపీడీవో శ్రీనివాస్‌ను నిలదీశారు. ఇక్కడ తహసీల్దార్‌రాజేశ్వరి, సూపరింటెండెంట్ రామకృష్ణ, వైస్ ఎంపీపీ రవీందర్‌రావు, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు నూనె కుమార్, సర్పంచ్‌లు సముద్రాల రమేశ్, మేడగోని సతీశ్, పులిపాక నగేశ్ గాదం స్రవంతి, తూటి రజిత, ఉప్పు సుగుణ, ఎర్రం శారద, ఎంపీటీసీలు కిషన్‌రెడ్డి, తిరుపతి, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతతోనే మానసిక ప్రశాంతత

మంథని, జనవరి 12: క్రైస్తవులు ఆధ్యాత్మిక చింతతోనే మానసిక ప్రశాంతత కలిగి ఉంటారని తిరుపతి నుంచి వచ్చిన దైవజనులు ఎంఎస్.ఎబినేజర్ అన్నారు. శుక్రవారం స్థానిక సీయోను ప్రార్థన మందిరంలో జరిగిన నూతన సంవత్సర ఆశీర్వాద కూడికలో ఆయన వాఖ్యోపదేశం చేశారు. ప్రతీ రోజు బైబిల్ చదువుతూ ప్రార్థనలు చేస్తే ప్రభువు దీవెనలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో పాస్టర్లు వల్లూరి ప్రభాకర్, పెండ్రు ప్రసన్నకుమార్, అజ్మీరా దయారాజ్, మంథని మార్క్, కలువల సామ్యూల్, సంఘ పెద్దలు అంకరి కుమార్, ఎంకె. జోసెఫ్, మంథని ప్రసాద్, రామగిరి కుమార్, అందే రమేష్, కరీంనగర్‌కు చెందిన జాన్ తిమోతి నయికర్ పాల్గొన్నారు.

ఘనంగా కూడారై ఉత్సవం

ధర్మారం,జనవరి12: ధర్మారం రామాలయంలో శుక్రవారం కూడారై ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జడ్పీటీసీ, ఆలయ కమిటీ చైర్మన్ పూస్కూరు పద్మజ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. గోదా రంగనాథుడి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి 108 గంగాళాలతో క్షీరాన్నం (పాయసం)ను నివేదించారు.

కొనుగోళ్లలో కటింగ్ లేకుండా చూస్తా

- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు
- ఓదెలలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ఓదెల: కల్యాణ లక్ష్మి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

ఓదెల, జనవరి 12: ధాన్యం కొనుగోళ్లలో తరుగు పేరిట కటింగ్ లేకుండా చూస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు రైతులకు భరోసా ఇచ్చారు. ఓదెలలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో 38 మందికి కల్యాణలక్ష్మి, ముగ్గురికి షాదీముబారక్ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ఎస్సారెస్పీ కాల్వల్లో నీటి సామర్థ్యాన్ని పెంచి ఆఖరి ఆయకట్టుకు నీరందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తుందని స్పష్టం చేశారు. పార్టీలకతీతంగా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు ఇవ్వాలని అధికారులను కోరినట్లు తెలిపారు. ఇక్కడ ఎంపీపీ కునారపు రేణుకాదేవి, తహసీల్దార్ యాకన్న, ఆర్ఐ బండ రాజేందర్, నాయకులు మూల ప్రేంసాగర్‌రెడ్డి, ఆకుల మహేందర్, బోడకుంట చినస్వామి, గోపు నారాయణరెడ్డి, గుండేటి మధు, బోడకుంట శంకర్, పిట్టల రవికుమార్, అంబాల కొమురయ్య, బైరి రవిగౌడ్, గుండేటి ఐలయ్య, విజయేందర్‌రెడ్డి, సామ రాజు, మైనార్టీ నేత అబ్బు , తదితరులు పాల్గొన్నారు.

టీటీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దపల్లి టౌన్, జనవరి 12: ఎమ్మెల్యే విజయరమణారావు శుక్రవారం తన నివాసంలో తెలంగాణ టీచర్స్ యూనియన్ (టీటీయూ) క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఇక్కడ టీటీయూ జిల్లా అధ్యక్షుడు కనుమల్ల రవికుమార్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ మన్సూర్, నేతలు గంప చంద్రశేఖర్, కుళ్ల రాజేందర్, మహిపాల్‌రెడ్డి ఉన్నారు.

పైలట్ ప్రాజెక్టుగా గుండారం రైతు వేదిక

కమాన్‌పూర్, ఆగస్టు 12: కమాన్‌పూర్ మండలం గుండారం రైతు వేదిక దృశ్య శ్రవణ మాధ్యమ కేంద్రంగా ఎంపికైంది. రైతులకు సాంకేతిక పరిజ్ఞాన వ్యవసాయ పద్ధతులను అందుబాటులోకి తీసుకవచ్చేందుకు ప్రభుత్వం సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. ఇందుకు పైలెట్ ప్రాజెక్టుగా గుండారం రైతు వేదికను ఎంపిక చేసింది.

ప్రభుత్వ దవాఖాన సందర్శన

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 12: గోదావరిఖనిలోని ప్రభుత్వ జనరల్ దవాఖానను శుక్రవారం ఎన్టీపీసీ బిజినెస్ ఎక్స్‌లెన్సీ అధికారుల బృందం సందర్శించింది. గతంలో దవాఖానలో ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన 50 పడకల గదులను వారు పరిశీలించి అసెస్‌మెంట్ చేసుకున్నారు. అలాగే ఎన్టీపీసీ సాయి సేవాసమితిలోని సీఎస్ఆర్ వృత్తి శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. ఇక్కడ ఎన్టీపీసీ బిజినెస్ ఎక్స్‌లెన్సీ బృందం చాంఫియన్ వినీత్‌శర్మ, ఇక్కడ ఎన్టీపీసీ ఈడీ కేధార్ రంజన్‌పాండు, ఎజీఎం హెచ్ఆర్ బిజోయ్‌కుమార్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ హిమబింధు, దయాశ్‌సింగ్ ఉన్నారు.

ఆర్టీవో బాధ్యతల స్వీకరణ

పెద్దపల్లి, జనవరి12: పెద్దపల్లి జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారిగా (ఆర్టీవో) అఫ్రీన్ సిద్దిఖీ శుక్రవారం ఆర్టీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్‌ను కలెక్టరేట్‌లో మర్యాద పూర్వంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

నేడు విద్యుత్ అంతరాయం

పెద్దపల్లి, జనవరి12: గుండమ్మ కట్ట (పెద్దపల్లి టౌన్), రంగంపల్లి సబ్‌స్టేషన్, 33/ 11 కేవీ విద్యుత్ లైన్లు మరమ్మత్తుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నామని ఎన్‌పీడీసీఎల్ పెద్దపల్లి ఏడీఈ ఎం సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9 గంట ల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పెద్దపల్లి, రంగంపల్లి, చందపల్లి, నిట్టూర్, నిమ్మనపల్లి, పెద్దబొంకూర్ కరెంట్ ఉండదన్నారు.

పెద్దపల్లి: మాట్లాడుతున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై ప్రత్యేక దృష్టి

పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి, జనవరి12: బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై దృష్టిపెట్టాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్‌లో ఆపరేషన్ స్మైల్‌పై నిర్వహించిన సమన్వయ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా లో ఈ నెల 1 నుంచి కొనసాగుతున్న ఆపరేషన్‌స్మైల్‌పై జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్ ఖాన్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కమలాకర్ వివరించారు. 2018 నుంచి ఇప్పటి వరకు 329 మంది ఈ నెలలో 16 మంది పిల్లలను రెస్క్యూ చేశామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల కార్మికులు పని చేస్తున్న హాట్స్పాట్లను గుర్తించాలని సూచించారు. గుర్తించిన చిన్నారుల ఫొటోలు, వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు, డాక్యుమెంటేషన్ పకడ్బందీగా చేయాలని చెప్పారు. అరుణశ్రీ మాట్లాడుతూ, బాల కార్మికులను గుర్తించి రక్షించిన అనంతరం వారిని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో బాలల పరిరక్షణ కమిటీ చైర్మన్ శ్రీధర్, సీఐబీ అనిల్, మైనారిటీ సంక్షేమ అధికారి మేరాజ్ మహమూద్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ జే రంగారెడ్డి, జిల్లా ఉపాధి అధికారి వై తిరుపతి రావు, డీఈవో డీ మాధవి, ఇంటర్ జిల్లా అధికారి కల్పన, మార్కెటింగ్ ఆఫీసర్ ప్రవీణ్, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ మధుసూదనాచారి, డీఎస్‌సీడీవో నాగలైశ్వర్, డీవైఎస్‌వో సురేష్, పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పీఎంషేక్ పాల్గొన్నారు.

ఓసీపీ-5 ప్రాజెక్టును సంధర్శించిన జీఎం

గోదావరిఖని, జనవరి 12 :సింగరేణి ఆర్జీ-1 జీడీకే-5 ఓసీపీని జీఎం చింతల శ్రీనివాస్ శుక్రవారం సందర్శించారు. ప్రాజెక్టు వ్యూ పాయింట్ సందర్శించి ఉత్పత్తి పెంపుదల దిశగా పాటుపడాలని తగు సూచనలు చేశారు. అలాగే ఫైర్ ఫైటింగ్ పనులు ఏలా చేపడుతున్నారో తనిఖీ చేసి తగు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో పీఓ చంద్రశేఖర్, డీజీఎం రామస్వామి, సేఫ్టీ ఆఫీసర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వృత్తి శిక్షణ తరగతులు ప్రారంభం

గోదావరిఖని, జనవరి 12: ఆర్జీ-1 సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ తరగతులను ఆర్‌సీఓఏ క్లబ్‌లో శుక్రవారం ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ ప్రారంభించారు. జీఎం మాట్లాడుతూ ప్రస్తుత సమాజానికి అనుగుణంగా ఇందులో వివిధ ఫ్యాషన్‌తో కూడిన కుట్టు అల్లికలు, మగ్గం వర్క్స్, బ్యూటీషియన్‌కు ఎక్కువ ప్రాధాన్యతతిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఏజీఎం లక్ష్మీనారాయ ణ, ఏఐటీయూసీ కార్యదర్శి ఆరెల్లి పోశం, చందనాపూర్ సర్పంచ్ శంకరయ్య, సీనియర్ పీఓ శ్రావణ్‌కుమార్, సేవా సమితి కో-ఆర్డినేటర్ మేడి తిరుపతి పాల్గొన్నారు.

ఐటీనీ యాజమాన్యమే చెల్లించాలి

గోదావరిఖని, జనవరి 12 : సింగరేణి కార్మికులకు అలవెన్సులు, పెర్క్స్‌పై ఇన్‌కం టాక్స్‌ను యాజమాన్యమే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ లేఖ ద్వారా కోరారు. అధికారులకు చెల్లించినట్లే కార్మికులకు ఇవ్వాలని కోరారు. పెర్క్స్ మీద 20-30 శాతం అదనపు పన్ను విధిస్తున్నారని, కోలిండియా తరహాలో యాజమాన్యమే రీయంబర్స్ చేయాలన్నారు.

కార్యాలయాన్ని తొలగించవద్దు..

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 12: ప్రభుత్వ జనరల్ దవాఖాన ఆవరణలోని ఏఐటీయూసీ అనుబంధ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయాన్ని తొలగించవద్దని యూనియన్ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎ గౌస్, నగర సమితి నేత శనగల శ్రీనివాస్ శుక్రవారం దవాఖాన సూపరింటెండెంట్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. దవాఖానలో పనిచేస్తున్న కార్మిక ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు నిర్మించిన ఈ బిల్డింగ్ ను తొలగిస్తే ఆందోళనచేస్తామ న్నారు.

పదోన్నతుల ఉత్తర్వులు అందజేత

రామగిరి, జనవరి 12: సింగరేణి ఏఎల్‌పీ ఉద్యోగులకు పదోన్నతుల ఉత్తర్వులను ఆర్జీ-3 జీఎం ఎన్.సుధాకర్‌రావు అందజేశారు. రహన్ షరీఫ్, తాళ్లపల్లి నారాయణలకు ఎస్ఎల్ పీ పదోన్నతులను శుక్రవారం జీఎం కార్యాలయంలో ఇచ్చారు. ఎస్ఓటూ జీఎం రఘుపతి, సేఫ్టీ ఆఫీసర్ వెంకటరమణ, డీజీఎం చంద్రశేఖర్, పీఎం రవీందర్‌రెడ్డి, పద్మరాజు, ఎస్ఓ లక్ష్మీనారాయణ ఉన్నారు.

గోదారంగనాయకుల కల్యాణం

పెద్దపల్లి రూరల్, జనవరి 12: కొత్తపల్లిలోని చెన్న కేశవ ఆలయంలో శుక్రవారం గోదాదేవి రంగనాయకుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. చెరుకు మహేందర్‌రెడ్డి పద్మజ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వేదపండితులు కృష్ణమాచారి, ఉపేందర్ వేద మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా జరిపించారు.

విద్యాసంస్థల్లో సంక్రాంతి సందడి

పెద్దపల్లి కమాన్: హరిదాసుకు బియ్యం పోస్తున్న చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి-మమతారెడ్డి

పెద్దపల్లి కమాన్/ కాల్వశ్రీరాంపూర్/ కోల్‌సిటీ/రామగిరి/ముత్తారం/ధర్మారం/ సుల్తానాబాద్ జనవరి 12 : పెద్దపల్లి ట్రినిటీ ప్రైమరీ స్కూల్‌లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు సంప్రాదాయ వస్త్రధారణలో పాఠశాలకు వచ్చారు. హరిదాసులు, గంగిరెద్దుల విన్యాసాలు అలరించారు. గాలి పటాలను ఎగురవేశారు. ట్రినిటీ చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి, బల్దియా చైర్‌పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి చిన్నారులకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. పెద్దపల్లిలోని గాయత్రీ డిగ్రీ, పీజీ కాలేజీలో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జే రవీందర్ విజేతలకు బహుమతులు అందించారు. కాల్వశ్రీరాంపూర్‌లోని వేదవ్యాస, క్రిసెంట్, పెగడపల్లి, మడిపల్లి ప్రభుత్వ స్కూళ్లలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. ధర్మారం మండల కేంద్రం లోని బ్రిలియంట్ మోడల్ విద్యా సంస్థలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీవాణీ జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలల్లో శుక్రవారం సంక్రాంతి సంబరాలను అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు హరిదాసుల వేష ధారణలో ఆకట్టుకున్నారు. గంగిరెద్దుల విన్యాసాలు అలరించాయి. విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. 'ఖని' ఎల్‌బీ నగర్‌లో గల ఐఏస్ స్కూల్‌లో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారు వేసిన తీరొక్క రంగవల్లులు ఆకట్టుకున్నాయి. అంతకుముందు వివేకానందుడి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి స్కూల్ డైరెక్టర్ పేరం హేమలత శ్రీకాంత్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పూలమాల వేశారు. ఇక్కడ ఉపాధ్యాయునీలు సునీత, మల్లేశ్వరి, స్వప్న, ఆయేషా, తిరుమల, విజయ, పావని, శైలజ, సరస్వతి పాల్గొన్నారు. మంథని నియోజకవర్గం రామగిరి మండలంలోని ప్రగతి, కృష్ణవేణి, హిల్‌ఫోర్ట్ స్కూళ్లల్లో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విద్యార్థినులు పాల్గొన్నారు. రంగురంగుల ముగ్గులు వేసి సందడి చేశారు. విజేతలకు కరస్పాండెట్లు, హెడ్మాస్టర్లు బహుమతులు ప్రదానం చేశారు. కరస్పాండెంట్టు కేశవరెడ్డి, తిరుపతిరెడ్డి, సర్పంచులు గంట పద్మ, అల్లం పద్మ పాల్గొన్నారు. ముత్తారం మండలం పోతారంలో కోరమండల్ డిప్యూటీ డీఎం రాహుల్‌కుమార్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మొదటి, ద్వితీయ, మూడో బహుమతులు పొందిన నర్ర లావణ్య, సీహెచ్ సింధు, కోటగిరి వనితకు జడ్పీటీసీ చెల్కల స్వర్ణలత, సర్పంచ్ నెత్తెట్ల మహేందర్, ఉప సర్పంచ్ నరేందర్ బహుమతులు అందించారు.

ఉచిత కంటి ఆపరేషన్లు

కోల్‌సిటీ, జనవరి 12: లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు తానిపర్తి విజయ లక్ష్మీ శుక్రవారం 30 మందిని కంటి ఆపరేషన్ల కొరకు రేకుర్తిలోని కంటి ఆస్పత్రికి తీసుకవెళ్లి శస్త్ర చికిత్సలు విజయవంతంగా చేయించారు. కార్యక్రమంలో సెక్రెటరీ కళావతి, ట్రెజరీ మనీషా, సభ్యులు గంగాధర్, తానిపర్తి గోపాల్ రావు, రామస్వామి, రాజేందర్, మనోజ్‌కుమార్, లక్ష్మారెడ్డి, బేణి గోపాల్ త్రివేది, గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

ధనుర్మాస పూజలు

జ్యోతినగర్, జనవరి 12: ధనుర్మాస మహోత్సవాన్ని పురస్కరించుకోని ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భునీలా, అలివేలు మంగ, పద్మావతి సమేతం గా ఉన్న స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఆలయ అర్చకులు వానమామలై రామాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక్కడ విష్ణు సహస్ర నామ సమితి, హర హర దేవాలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

రేపటినుంచి బ్రహ్మోత్సవాలు

ఎలిగేడు, జనవరి 12: లాలపల్లి పంచవటీ వృక్షం ప్రాంగణంలోని మల్లికార్జునస్వామి ఆలయంలో ఆదివారం నుంచి బుధవారం బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు. 14న దిష్టికుంభం, 15న లగ్నపట్నం, 17న నాగవెల్లి పట్నం అన్నదానం ఉంటాయన్నారు.

18న జాబ్‌మేళా..

పెద్దపల్లి కమాన్, జనవరి 12: జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 18న పెద్దపల్లిలోని ప్రభుత్వ ఐటీఐ కాలేజీ వద్ద ఉదయం 11 గంటలకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి తిరుపతిరావు శుక్రవారం తెలిపారు. 18 ఏండ్ల నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగి పదో తరగతి ఎంబీఏ, హెచ్ఆర్ మేనేజ్‌మెంట్, బీఎస్సీ అగ్రికల్చ్, డిగ్రీ, డిప్లొమా చదివినవారు సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు. సెలక్ట్ అయినవారు హైదరాబాద్‌కృషి విజ్ఞాన ఫర్టిలైజర్స్ కంపెనీలో జిల్లా పరిధిలో పనిచేయాల్సి ఉంటుందన్నారు. వివరాలకు 8985 336947, 9502642441లో సంప్రదించాలని సూచించారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

కమిషనర్‌కు బీఆర్ఎస్ కార్పొరేటర్ల విన్నపం

కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ కార్పొరేటర్లు

కోల్‌సిటీ, జనవరి 12: రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని బీఆర్ఎస్ కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సీహెచ్ నాగేశ్వర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. కార్పొరేషన్‌లో ఎన్నికల ముందు టీయూఎఫ్ఐడీసీ నిధుల నుంచి పలు డివిజన్లలో అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ మంజూరు చేశారనీ, ఎన్నికల అనంతరం ఆ పనులను ప్రారంభించాల్సి ఉండగా వివక్ష చూపరాదని అన్నారు. త్వరలోనే ఎంపీ, మునిసిపల్ ఎన్నికలు వరుసగా వస్తున్న దరిమిలా ఆలోగానే ఈ పనులను చేపట్టి పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇంజపురి పులెందర్, ధాతు శ్రీనివాస్, బీఆర్ఎస్ ప్రతినిధులు బొడ్డు రవీందర్, నగునూరి రాజు పాల్గొన్నారు.

పదోన్నతులతో మరింత బాధ్యత

పదోన్నతి పొందిన పోలీసులతో రామగుండం సీపీ

రామగుండం సీపీ రెమో రాజేశ్వరి

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 12: పదోన్నతుల ద్వారా మరింత బాధ్యత పెరుగుతోందని రామగుండం పోలీసు కమిషనర్ రెమో రాజేశ్వరి అన్నారు. రామగుండం పోలీసు కమిషనరేట్ పరిధిలో ఏఎస్ఐగా పనిచేసుఇ్న ఎస్ఐగా పదోన్నతి పొందిన 8మంది, హెడ్‌కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐగా పదోన్నతి పొందిన 10మంది, కానిస్టేబుల్ నుంచి హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతి లభించిన 19మందిని శుక్రవారం కమిషనరేట్ కార్యాలయంలో సీపీ అభినందించి మాట్లాడారు. ఇక్కడ కమిషనరేట్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా యువజన దినోత్సవం

కాల్వశ్రీరాంపూర్: వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

సుల్తానాబాద్/సుల్తానాబాద్‌రూరల్/ పెద్దపల్లిటౌన్/ జూలపల్లి/ కాల్వశ్రీరాంపూర్/ఫర్టిలైజర్‌సిటీ/ రామగిరి/ కమాన్‌పూర్ /యైటింక్లయిన్ కాలనీ జనవరి 12: పెద్దపల్లి జిల్లావ్యాప్తంగా వివేకానందుడి జయంతిని పురస్కరించుకొని శుక్రవారం యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సుల్తానాబాద్‌లో ఎమ్మెల్యే విజయరమణారావు వివేకుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రేగడిమద్దికుంటలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లోనూ ఎమ్మెల్యే పాల్గొన్నా రు. పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానలో బీజేపీ, ఏబీవీపీ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్ మండలాల్లో బీజేపీ ఆధ్వర్యంలో యువజన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఎన్టీపీసీలో ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి, రామగిరిలో వీరేశ్వర యూత్ నిర్వహించిన కార్యక్రమానికి ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావు హాజరయ్యారు. కమాన్‌పూర్ పీహెచ్‌సీలో విశ్వవిజ్ఞాన్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. సింగరేణి 15 వ డివిజన్ వీర్లపల్లి ఈశ్వర వృద్ధాశ్రమంలో ఆర్జీ-3 పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి వివేకుడి చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు.

వివేకానందుడి జీవితం స్ఫూర్తిదాయకం

పెద్దపల్లి, జనవరి12: నేటి తరానికి వివేకానందుడి జీవితం స్ఫూర్తిదాయకమని కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో వివేకానంద జయంతి సందర్భంగా డీవైఎస్‌డీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ యువజనోత్సవంలో అదనపు కలెక్టర్ అరుణ శ్రీతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి, స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. భారత కీర్తిని అంతర్జాతీయంగా చాటి చెప్పిన మహనీయుడు వివేకానందుడని కొనియాడారు. వ్యాసరచన, ఉపన్యాస తదితర పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు. డీవైఎస్‌వో సురేశ్, నేషనల్ యూత్ అవార్డు గ్రహీతలు రవి, శంకర్ ఉన్నారు.

వ్యాపారి కుటుంబానికి కొప్పుల పరామర్శ

ధర్మారం,జనవరి 12: ధర్మారానికి చెందిన ప్రముఖ వ్యాపారి ఎలగందుల రాజేశం కుటుంబాన్ని శుక్రవారం రాత్రి రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. ఇటీవల రాజేశం అనారోగ్యంతో మరణించాడు. కొప్పుల ఆయన ఇంటికి వెళ్లి రాజేశం ఫొటో వద్ద నివాళులర్పించారు. ఇక్కడ సర్పంచ్ పూస్కూరు జితేందర్ రావు, నాయకులు చంద్రశేఖర్, శ్రీనివాస్, వంశీకృష్ణ, వెంకటస్వామి, చిన్న మల్లేశం, శ్రీనివాస్‌నాయక్ ఉన్నారు.

రోలర్ స్కేటింగ్ పోటీలు

జ్యోతినగర్, జనవరి 12: రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని రింక్ గ్రౌండ్‌లో ఉమ్మడి జిల్లా స్థాయి రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్ పోటీలు జరిగా యి. పోటీలకు కరీంనగర్, పెద